**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382



www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం

20. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-83

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృధ్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


## మరోమారు మోడీ బండ బాదుడు

గ్యాస్ ధరను స్వల్పంగా పెంచిన కేంద్రం

హైదరాబాద్‌లో 1056కు పెరిగిన సిలిండర్ ధర



**న్యూఢిల్లీ, మే 19 (అక్షర వెలుగు):** పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులపై కేంద్ర ప్రభుత్వం మరోసారి 3

## గ్రూప్-4 పోస్టుల నియామక పక్రియపై సిఎస్ సమీక్ష

**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో గ్రూప్- 4 పోస్టుల నియామక పక్రియపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రూప్-4 పరిధిలో ఖాళీగా ఉన్న 9,618 పోస్టుల భర్తీ 3


## గుప్తనిధుల కోసం తవ్వకాలు

**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లాలోని మైలార్ దేవ పల్లిలో ఖాళీ ప్లాటులో అర్ధరాత్రి తవ్వకాలు కలకలం రేపుతున్నాయి. టీఎన్జీవోస్ కాలనీలోని ఓ ఖాళీ ప్లాటులో అర్ధరాత్రి 3



## నేడు నల్లగొండలో పవన్ కళ్యాణ్ పర్యటన

**నల్గొండ, మే 19 (అక్షర వెలుగు):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శుక్రవారం పర్యటించను న్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఒక్కో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున భీమా చెక్కులను 3



## పంజాబ్ కాంగ్రెస్ నేత సిద్దుకు సుప్రీం షాక్

34 ఏళ్ల క్రితం నాటి మర్డర్ కేసులో ఏడాది జైలు

రివ్యూ పిటిషన్‌లో దోషిగా తేలిన సిద్దూ

**న్యూఢిల్లీ, మే 19 (అక్షర వెలుగు):** పంజాబ్ పీసీసీ మాజీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ సిద్దూకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. మూడు దశాబ్దాల నాటి రోడ్ రేజ్ కేసులో సిద్దూకు 3



## ప్రియుడితో జవాన్ భార్య రాసలీలలు

పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** సైనికుడి భార్యతో ఓ వ్యక్తి రాసలీలల్లో మునిగి తేలాడు. అదే సమయానికి సదరు సైనికుడు అనుకోకుండా ఇంటికి రావడంతో భార్య, ఆమె ప్రియుడు అడ్డంగా దొరికిపోయారు. అసలు విషయంలోకి వెళితే.. మధుసూధన్ అనే వ్యక్తి ఆర్మీలో జవానుగా పని చేస్తున్నాడు. ఆయనకు 3

# లండన్‌లో బిజీగా మంత్రి కెటిఆర్

యూకేఐబీసీ-ఎస్ఎంఎంటీ సమావేశానికి హాజరు



**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** మంత్రి కేటీఆర్ లండన్ టూర్ లో బిజీబిజీగా ఉన్నారు. యూకేఐబీసీ ఎస్ఎంఎంటీ ఏర్పాటు చేసిన మూడో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటోమొబైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో కేటీఆర్ సమావేశమై తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఎలక్ట్రిక్ వెహికిల్ రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని కేటీఆర్ తెలిపారు. విదేశీ పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా మారిందన్నారు. రాష్ట్రంలో సమగ్రమైన, ప్రగతిశీల ఈవీ పాలసీని ప్రారంభించినట్లు కేటీఆర్ తెలిపారు. ఇప్పటికే పలు ఈవీ కంపెనీలు తమ కార్యకలాపాలను తెలంగాణలో ప్రారంభించేందుకు సిద్ధమయ్యాయని కేటీఆర్ గుర్తుచేశారు.

# తెలంగాణలో అధికార టీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు
- రేవంత్ ఆధ్వర్యంలో సోనియాతో భేటీ అయిన ఓదేలు దంపతులు
- ప్రియాంక కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానం
- ప్రజలు కెసిఆర్‌ను తిరస్కరిస్తున్నారన్న రేవంత్ రెడ్డి





**న్యూఢిల్లీ, మే 19 (అక్షర వెలుగు):** తెలంగాణలో అధికార టీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ నేత, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, ఆయన భార్య, మంచిర్యాల జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి.. టీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. గురువారం పార్టీకి రాజీనామా చేసిన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం టీపీసీసీ చీఫ్ రేవంతరెడ్డి నేతృత్వంలో వారు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని కలిశారు. అనంతరం, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వారిద్దరికీ పార్టీ కండువా వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అయితే, భాగ్యలక్ష్మికి జడ్పీ చైర్‌పర్సన్‌గా మరో రెండేళ్ల 2వ

# అసోంలో ఎడతెరిపిలేని వానలు

- భారీ వర్షాలతో 8మంది మృతి
- ముంచెత్తిన వరదలతో ప్రజల అవస్థలు
- కొండచరియలు విరిగి పడడంతో వేలాదిమంది నిరాశ్రయులు
- సహాయకచర్యల్లో పాల్గొంటున్న ఆర్మీ టీమ్, పారామిలిటరీ బలగాలు
- వరద పరిస్థితులపై అసోం సిఎంతో అమిత్ షా ఆరా
- కర్నాటక, కేరళలోనూ వర్షాలు



**గౌహతి, మే 19 (అక్షర వెలుగు):** ఎడతెరిపి లేని వర్షాలు అస్సాంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి. వారం రోజులుగా భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని ముంచెత్తుతున్నాయి. కొండ 2వ

## రాజ్యసభకు రవిచంద్ర నామినేషన్ దాఖలు



- గన్‌పార్క్ వద్ద అమరుల స్థూపానికి నివాళి
- మంత్రి పువ్వాడ తదితరుల వెంటరాగా నామినేషన్
- దామోదర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** టీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి).. రాజ్యసభ స్థానానికి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను గాయత్రి రవి సమర్పించారు. నామినేషన్ దాఖలు కంటే ముందు గన్‌పార్కులోని అమరవీరుల స్థూపానికి రవి నివాళులర్పించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బండా ప్రకాశ్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికకు రవి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పువ్వాడ 2వ

# కాంగ్రెస్‌కు షాకుల మీద షాకులు

సీనియర్ నేత సునీల్ జక్కర్ బిజెపిలో చేరిక



**న్యూఢిల్లీ, మే 19 (అక్షర వెలుగు):** ఓ వైపు గుజరాత్ శాసన సభ ఎన్నికలు, మరోవైపు 2024 లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తుండగా, కాంగ్రెస్ నుంచి ముఖ్య నేతలు వరుసగా బయటకు వెళ్ళిపోతున్నారు. ఆ పార్టీ నేతల్లో ఉత్సాహం నింపడంలో రాజస్థాన్‌లో జరిగిన మేధోమథనం సమావేశాల ప్రభావం కనిపించడం లేదు. గుజరాత్ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ 2వ

# ఉమ్మడి మెదక్ జిల్లాలో నూతన మత్స్య పారిశ్రామిక సొసైటీలు



- చేపల పెంపకంతో పెరిగిన మత్స్యకారుల ఆదాయం
- ఉచితంగా చేప,రొయ్య విత్తనాలు అందిస్తున్న ప్రభుత్వం
- మత్స్య శాఖ అధికారుల సమావేశంలో మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** ఉమ్మడి మెదక్ జిల్లాలో నూతన మత్స్య పారిశ్రామిక సొసైటీలు ఏర్పాటు చేస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో మత్స్య శాఖ అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఎళ్ల నుంచి కొత్త మత్స్య పారిశ్రామిక సొసైటీలు ఏర్పాటు చేయాలని, 2వ

# కల్లాలలో రైతుల కన్నీళ్లు

కార్యక్రమంలో పాల్గొన్న ఆప్ కమీటి చైర్ పర్సన్ ఇందిరా శోభన్



**సిద్దిపేట, మే 19 (అక్షర వెలుగు):** సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం పెద్ద కోదూరు గ్రామంలో కల్లాలలో దాదాపు 100 మంది రైతులు వారి పొలాల్లోని పండించిన వడ్లను ఐకేపీ కేంద్రం దగ్గర కొనుగోలు కోసం ఎదురు చూస్తున్న పరిస్థితిలో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 6854 ఐకేపీ సెంటర్లలో రైతు దుస్థితిని అమాద్మీ పార్టీ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్ పర్సన్స్ ఇందిరా శోభన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు, వివిధ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్లు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్, మెదక్ పార్లమెంట్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కల్లాలలో కన్నీళ్ళు కార్యక్రమంలో భాగంగా ఐకేపీ కేంద్రం సందర్శించిన సందర్భంలో వర్షము పడి ధాన్యము తడవడముతో రైతులు ఉరుకులు పరుగులు తీస్తూ అదరా బదరగ ధాన్యము కల్లాల దగ్గరికి ఊరికి తాటి పత్రిలు కప్పడానికి ప్రయత్నించారు సరిపడా తాటి పత్రిలు లేక చిరిగిన, రంధ్రాలు పడిన వాటితో కప్పడము వల్ల ధాన్యము తడిసినది 3వ

# కానిస్టేబుల్ ఉద్యోగ వయో పరిమితి పెంచాలి

డిజిపి కార్యాలయం ముందు నిరుద్యోగుల ఆందోళన



**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** కానిస్టేబుల్ ఉద్యోగాలకు రెండేళ్ల వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేస్తూ లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీస్ ముట్టడికి అభ్యర్థులు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉన్న పోలీసులు అభ్యర్థులను అదుపులోకి తీసుకుని, రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. 2020లో వేయాల్సిన నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు ఆలస్యంగా వేయడంతో దరఖాస్తు చేసుకోలేక తాము తీవ్రంగా నష్టపోతున్నామని కానిస్టేబుల్ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో డీజీపీ, మంత్రులను కలిసి తమ సమస్య గురించి చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఫైర్, జైళ్ల శాఖలోని కానిస్టేబుల్స్ పోస్టులకు గతంలో 35 ఏళ్ల వయోపరిమితి ఉంటే ఇప్పుడు 30 ఏళ్లకు కుదించారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారంతో కానిస్టేబుల్ పోస్టులకు అప్లికేషన్ గడువు ముగియనుంది. దీంతో వారు ఆందోళనకు దిగారు.

## ఇంజనీరింగ్ ఫీ పెంపు నిర్ణయం వాయిదా

**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** ఇంజనీరింగ్ ఫీజుల పెంపు నిర్ణయాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలంగాణా ఫీ రెగ్యులేటరీ కమిటి (టీఏఎఫ్ఆర్సీ) ప్రకటించింది. ఏఐసీటీఈ కొత్త మార్గదర్శకాల ప్రకారం ఫీజుల పెంపు నిర్ణయంపై మరోసారి కాలేజీల తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ ఫీ రెగ్యులేటరీ కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఏఐసీటీఈ గైడ్ లైన్స్ ప్రకారం త్వరలోనే ఫీజుల పెంపు పై తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఫీ రెగ్యులేటరీ కమిటీ తెలిపింది.

## తప్పులు సరిదిద్దుకుంటాం: బోర్డు కార్యదర్శి

**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** ఇంటర్ పరీక్షల్లో చిన్న చిన్న పొరబాట్లు జరిగాయన్నారు బోర్డు కార్యదర్శి ఒమర్ జలీల్. కొన్ని ప్రింటింగ్ తప్పులు జరిగాయని చెప్పారు. వచ్చే ఏడాది తప్పులు జరక్కుండా చూసుకుంటామన్నారు. మొత్తం 9లక్షల మంది పరీక్షలు రాశారని తెలిపారు. నెల రోజుల్లో ఫలితాలు విడుదల చేస్తామన్నారు. స్పాట్ వాల్యూయేషన్ లో 15వేల మంది లెక్చరర్లు పాల్గొంటారని చెప్పారు. నిర్మల్, సిద్ధిపేట, మంచిర్యాలలో కొత్తగా వాల్యూయేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు జలీల్.

# కెసిఆర్‌దే చిల్లర రాజకీయం

- పంచాయితీలను నిర్వీర్యం చేస్తూ పెత్తనమా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బండి సంజయ్



**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులివ్వడాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చిల్లర వ్యవహారంగా పేర్కొంటూ తప్పుపట్టడం దురదృష్టకరమని బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు 2వ

# తెలంగాణలో పాగావేసే లక్ష్యంతో షర్మిల పార్టీ

- జగన్ వ్యూహంతోనే షర్మిల తెలంగాణలో రాజకీయాలు
- ఇద్దరు తెలంగాణ వాదులకు రాజ్యసభ సీట్ల వెనుక భవిష్యత్ రాజకీయం



**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** తెలంగాణకు చెందిన ఆర్. కృష్ణయ్య, ప్రముఖ న్యాయవాది, నిర్మల్ జిల్లావాసి నిరంజన్‌రెడ్డిలకు ఎపి కోటాలో రాజ్యసభ సీట్లు దక్కడం వెనక రాజకీయం ఉందా అన్న చర్చ సాగుతోంది. కృష్ణయ్యను తీసుకోవడంలో బిసి ఓట్లను 2వ

## సేంద్రీయ ఎరువుల సేద్యంతోనే భూసారం

- వర్మీ కంపోస్టుకు ప్రాధాన్యం ఇవ్వాలి
- సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చంటున్న అధికారులు



**వరంగల్, మే 19 (అక్షర వెలుగు):** రసాయన ఎరువుల వినియోగం తగ్గించి మట్టిలో పోషకాలను పెంచేందుకు కృషిచేయాలని జిల్లా వ్యవసాయా అధికారులు పిలుపునిచ్చారు. రసాయన ఎరువుల వినియోగం పెరిగి భూమికి తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. అన్నదాతలు ఈ విషయాన్ని గుర్తించి రసాయన ఎరువులకు బదులు సేంద్రీయ ఎరువులతో పంటలు సాగు చేయాలన్నారు. రైతన్నలు మట్టిని కాపాడితే సమాజాన్ని కాపాడినవారు అవుతారన్నారు. అవసరమైన దానికంటే ఎక్కువ 2వ

## సంపాదకీయం

# గ్రామస్థాయి ప్రణాళికలతోనే అభివృద్ధి!

గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రాసమస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తంచేసిన సిఎం కెసిఆర్ ..తాము వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని గగమనించడం లేదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగిస్తున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది.గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుద్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించు కునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్ లను బాధ్యులను చేయడం లేదు. అందుకే వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. సిఎంల స్థాయిలో మరుగదొడ్లపై నిత్యం సమీక్షించాల్సిన అవసరం ఏముంది. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. అయితే స్వచ్ఛ భారత్ ప్రకటించిన తరవాత దేశంలో కొంత మార్పు గోచరిస్తోంది. ప్రధానంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో కార్యక్రమం సాగడం లేదు. ఒక్క మురుగుదొడ్డి నిర్మించుకోవడానికి సవాలక్ష కారణాలు ఉంటున్నాయి. అధికారుల నిర్లిప్తత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో జోరుగా దీనిపై శ్రద్ద పెడుతున్నా లక్ష్యాన్ని మాత్రం సాధించడం లేదు. వ్యక్తిగత మరగుదొడ్లు నిర్మించు కోకుంటే ప్రభుత్వ పథకాల అమలు నిలిపి వేస్తామని హెచ్చరించడం మొదలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలతో ప్రచారం సాగుతోంది. తెలంగాణలో పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు.పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, వూళ్ల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణ మిస్తున్నాయి. అటువంటి అనారోగ్యకర వాతావరణంలో సగటు మనుషులకు వ్యక్తిగత మరుగుదొడ్లు ఎంత అవసరమో వేరే చెప్పనవసరం లేదు.మురుగుకాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసేవారు లేనందున దుర్వాసన వెదజల్లు తుండటంతో పల్లె ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారుల్లోనే మురుగు నీరు ప్రవహిస్తుండటం దోమల బెడద తీవ్రం కావడంతో రోగాల బారిన పడుతున్నారు. అనేక అంటురోగాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. గ్రామ పంచాయతీల్లో సరిపడా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడం సమస్యలకు కారణమవుతోంది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతోంది. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను,పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

## కాంగ్రెస్‌కు షాకుల మీద షాకులు

(మొదటి పేజి తరువాయి) కమిటీ ప్రెసిడెంట్ హార్దిక్ పటేల్ ఆ పార్టీని వదిలిపెట్టి, విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు పంజాబ్ కాంగ్రెస్ సీనియర్ నేత సునీల్ జక్కర్ ఆ పార్టీని వదిలిపెట్టి బీజేపీలో చేరిపోయారు. ఇటువంటి ముఖ్యమైన సమయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విదేశాలకు బయల్దేరారు. పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు సునీల్ జక్కర్ గురువారం బీజేపీలో చేరారు. మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత చరణ్‌జిత్ సింగ్ చన్నీని విమర్శించినందుకు ఆయనకు ఆ పార్టీ ఇటీవల షోకాజ్ నోటీసు జారీ చేసింది. అనంతరం ఆయన పార్టీకి రాజీనామా సమర్పించారు. బీజేపీలో చేరిన అనంతరం సునీల్ జక్కర్ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కలిసి మీడియాతో మాట్లాడారు.

## రాజ్యసభకు రవిచంద్ర నామినేషన్ దాఖలు



(మొదటి పేజి తరువాయి) అజయ్ కుమార్, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ విప్‌లు గువ్వల బాలరాజు, బాల్క సుమన్, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, ఆరూరి రమేశ్, ఎమ్మెల్సీ తాత మధు, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ఇదిలావుంటే టీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థి దీవకొండ దామోదర్ రావుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో కలిసి మంత్రి ఎర్రబెల్లి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా దామోదర్ రావును శాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థులను టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ బుధవారం ప్రకటించారు. నమస్తే తెలంగాణ దినపత్రిక సీఎండీ దీవకొండ దామోదర్‌రావు, హెటిరో డ్రగ్స్ అధినేత డాక్టర్ బీ పార్థసారథిరెడ్డి, గాయత్రి గ్రానైట్ సంస్థ వ్యవస్థాపకుడు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి)ని ముఖ్యమంత్రి ఎంపికచేసి బీ-ఫామ్స్ అందించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బండా ప్రకాశ్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికకు నామినేషన్ దాఖలుకు గురువారమే తుది గడువు. ఆ స్థానానికి వద్దిరాజు రవిచంద్రను ఎంపిక చేశారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, డీ శ్రీనివాస్ పదవీకాలం జూన్ 21తో ముగియనుండటంతో ఈ రెండు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. 24 నుంచి 31 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ స్థానాలకు టీఆర్ఎస్ అభ్యర్థులుగా దీవకొండ దామోదర్‌రావు, పార్థసారథిరెడ్డి ఎంపికయ్యారు.

## మున్నూరు కాపులను ఆదుకున్న ఘనత కెసిఆర్‌దే

వద్దిరాజుకు రాజ్యసభపై మంత్రి గంగుల హర్షం

**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** తెలంగాణ రాకముందు మున్నూరు కాపులను రాజకీయంగా వాడుకున్నారని, బీసీల్లో అధిక శాతం ఉన్న మున్నూరు కాపులకు అట కేసీఆర్ పదవులు ఇచ్చి గౌరవించడం అభినందనీయమని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్రకు అవకాశం ఇచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. కుల సంఘం సమావేశం పెట్టడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారని, అయితే తన కులాన్ని ముందు తాను గౌరవిస్తానని చెప్పారు. అన్నీ పార్టీలు గుర్తించాలంటే కుల సంఘాలు పటిష్టంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో బీసీలకు నాలుగు మంత్రిత్వ శాఖలు కేటాయించారని, హైదరాబాద్ మహానగరంలో మున్నూరు కాపులకు రెండు సార్లు మేయర్ పదవీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే కోకాపేటలో కోట్ల విలువైన స్థలం మూన్నురు కాపు భవనానికి ఇచ్చారని, మున్నూరు కాపులు ఎల్లప్పుడూ కేసీఆర్ వెన్నంటే ఉంటారని పేర్కొన్నారు.

## తెలంగాణలో పాగా వేసే లక్ష్యంతో షర్మిల పార్టీ



(మొదటి పేజి తరువాయి) రాబట్టే వ్యూహం కూడా దాగివుంది. అలాగే తెలంగాణలో వైసిపిటి బలోపేతనాకి కూడా ఈ ఎంపిక దోపహదపడగలదని భావిస్తున్నారు. వైఎస్ షర్మిల పార్టీ బలోపేతం లక్ష్యంగా జగగన్ నిర్ణయాలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. షర్మిల వెనక జగన్ వ్యూహం దాగి ఉందన్న రహస్యం ఇప్పుడు మెల్లగా బయటపడింది. ఇప్పటికే పాదయాత్రతో షర్మిల బలాన్ని చాటారు. తెలంగాణకు చెందిన పలువురు నేతలు కూడా ఆమెతో టచ్‌లో ఉన్నారు. వైఎస్ వర్గాన్ని మెల్లగా లాగే పనిలో ఉన్నారు. తెలంగాణలో కూడా పాగా వేయాలన్న లక్ష్యంలో భాగంగానే జగన్ పావులు కదుపుతున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జగన్ వ్యూహంతోనే షర్మిల పార్టీ నడుస్తోందని అర్థం అవుతోంది. అటు బిసిలను, ఇటు రెడ్లను తమవైపు తిప్పుకునే క్రమంలో తొలి అడుగుగా భావించాలి. వచ్చే ఎన్నికల నాటికి మరిన్ని సంచలన నిర్ణయాలు ఉంటాయని గుర్తించాలి. ఈ క్రమంలో నిరంజన్ రెడ్డి కూడా రాజ్యసభ ఛాన్స్ కొట్టేశారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేకుండానే ఏకంగా రాజ్యసభకు ఎంపిక కానున్నారు. తెలంగాణ కు చెందిన సీనియర్ న్యాయవాది అయిన నిరంజన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు వైసీపీ అభ్యర్థి గా తెరపైకి రావడం..కీష్ణయ్యను కూడా బరిలోకి దింపడం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా చర్చనీయాంశమైంది. వ్యవసాయ కుటుంబంలో పుట్టి... న్యాయవాద వృత్తిలో అపార అనుభవం గడించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టులతో పాటు సుప్రీంకోర్టులోనూ సీనియర్ న్యాయవాదిగా నిరంజన్‌రెడ్డి పేరొందారు. గతంలో ఎలాంటి రాజకీయ పదవులు చేపట్టకుండానే నేరుగా పార్ల మెంటు ఎగువసభకు ఎంపీగా వెళ్తుండటం గమనార్హం. నిర్మల్ జిల్లాలోని దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది దివంగత ఎస్.విద్యాసాగర్‌రెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమారుడు నిరంజన్‌రెడ్డి. బాల్యం సిర్గాపూర్, నిర్మల్‌లో గడిచింది. ప్రాథమిక విద్య కొన్నాళ్ల పాటు నిర్మల్‌లో సాగిన తర్వాత హైదరాబాద్‌లో హైస్కూల్‌విద్య అభ్యసించారు. అనంతరం పూణెలో ఉన్న ప్రతిష్టాత్మక లా కళాశాల సింబయాసిస్‌లో చేరారు. న్యాయవాద విద్య అనంతరం 1992లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు మొదలుపెట్టారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి కాలం నుంచి నిరంజన్‌రెడ్డి రాజకీయాల్లోకి వస్తారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రచారం ఉంది. 2008సంవత్సరంలో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి ఉపఎన్నికలు వచ్చాయి. అప్పుడు రాజశేఖర్‌రెడ్డి స్వయంగా ఫోన్ చేసి నిరంజన్‌రెడ్డిని ఎంపీగా పోటీ చేయాలని ఆహ్వానించినప్పటికీ.. ఆయన రాజకీ యాలకు దూరంగా ఉన్నారు. వివిధ అక్రమాస్తుల కేసుల్లో ఇరుక్కొని సీబీఐ కేసులతో జైలుకు వెళ్లిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డికి నిరంజన్‌రెడ్డి వ్యక్తిగత న్యాయవాదిగా నిరంజన్‌రెడ్డి గుర్తింపు పొందారు. కృష్ణయ్య గురించి వేరుగా చెప్పాల్సిన పని లేదు. ఆయనబిసి ఉద్యమంతో గతంలో ఎమ్మెల్యేగా కూడా పనిచేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు లక్షలాది అభిమానులు ఉన్నారు. ఇవి రేపటి ఎన్నికల్లో ఓట్ల రూపంలో మలచుకోవడానికి అవకాశం ఉంది. షర్మిల పార్టీ జగన్ కనుసన్నల్లోనే నడుస్తోందనడానికి,వేస్తున్న ఎత్తులు అర్థం చేసుకోవచ్చు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో నూతన మత్స్య పారిశ్రామిక సొసైటీలు



(మొదటి పేజి తరువాయి) నూతన సభ్యత్వాలు ఇవ్వాలని మత్స్య కార్మికుల నుంచి డిమాండ్ ఉందన్నారు. కానీ, ఏ ప్రభుత్వం వారి డిమాండ్ పట్టించుకోలేదు. సీఎం కేసీఆర్ మాత్రమే మత్స్య కార్మికుల సమస్యలు, డిమాండ్లపై స్పందించారన్నారు. ఉచితంగా చేప పిల్లలు, రొయ్య పిల్లలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటి వనరులు పెరిగాయి. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు, ఇతర పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలో నీటి వనరులు గణనీయంగా పెరిగాయన్నారు. దీంతో చేపల పెంపకం ద్వారా మత్స్యకార కుటుంబాలకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా పెరిగిన నీటి వనరుల వల్ల ఆయా గ్రామాల్లో చేపల పెంపకం చేపట్టవచ్చు. ఇలాంటి నీటి వనరులు ఉన్న చోట కొత్త మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. నీటి వనరులు లేనప్పుడు రెండున్నర ఎకరాలకు ఒకరిని సభ్యుడిగా ఎంపిక చేసేవారు. కానీ, ఇప్పుడు నీటి వనరులు పెరగడంతో ఎకరం నీటి వనరుకు ఒకరిని సభ్యుడిగా ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ లెక్కన కొత్తగా సొసైటీలు ఏర్పాటు ఏర్పాటు చేయడంతో పాటు, పాత సొసైటీల్లోను ఎకరానికి ఒకరిని సభ్యుడిగా ఎంపిక చేయాల్సి ఉందన్నారు. దీని వల్ల పాత సొసైటీల్లోను కొత్తగా సభ్యులను ఎంపిక చేయవచ్చు. సిద్దిపేట జిల్లాలో 281 సొసైటీలు ఉండగా అందులో 20,731 మందికి సభ్యత్వం ఉంది. ప్రస్తుతం ఈ సొసైటీలు జిల్లాలోని 1255 నీటి వనరులను వినియోగించు కుంటున్నాయి. ఇంకా 381 నీటి వనరులకు సొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. మెదక్ జిల్లాలో 263 సొసైటీల్లో 15724 మంది సభ్యులు ఉన్నారు. ఈ సొసైటీలు జిల్లాలోని 1379 నీటి వనరులను వినియోగించు కుంటున్నాయి. ఇంకా 235 నీటి వనరులకు కొత్తగా సొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. దాదాపు సంగారెడ్డి జిల్లాలో 193 సొసైటీల్లో 10,434 మంది సభ్యులు ఉన్నారని వివరాలను వెల్లడించారు. ఇంకా 196 నీటి వనరులకు సొసైటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. మండల వారీగా, నియోజకవర్గాల వారీగా నీటి వనరులు ఎలా ఉన్నాయో లెక్క తెల్చాలని ఫిషరీస్ శాఖ అధికారులను మంత్రి హరీశ్ రావు ఆదేశించారు.సమాచారం పక్కాగా సేకరించాలని అధికారులకు దిశా నిర్దేశర చేశారు. కొత్త సభ్యత్వం చేపట్టడం, కొత్తగా సొసైటీలు ఏర్పాటు చేయడం వల్ల మత్స్య కార్మికులకు ఉపయోగాలున్నాయి. సొసైటీలో సభ్యులు ఎక్కువ మంది ఉంటే బీమా సౌకర్యం ఉంటుంది. రుణ సౌకర్యం సుళువుగా జరుగుతుంది. ప్రభుత్వ సబ్సిడీ పథకాలు అందరికి వర్తిస్తాయని మంత్రి తెలిపారు. సమావేశంలో ఎంపీలు బండా ప్రకాశ్, బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, క్రాంతి కిరణ్, మదన్ రెడ్డి, మాణిక్ రావు, ఎమ్మెల్సీలు యాదవ్ రెడ్డి, పారూఖ్ హుస్సేన్, భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఫిషరీష్ శాఖ కమిషనర్ లచ్చిరామ్ భూక్యా, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికార టీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

(మొదటి పేజి తరువాయి) కాలం ఉండటం విశేషం. ఇక, నల్లాల ఓదెలు 2009, 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. 2014లో ప్రభుత్వ విప్‌గా కూడా ఓదెలు పనిచేశారు. అయితే బాల్క సుమన్‌కు టిక్కెట్ కోసం ఆయనను తప్పించారు. ఆయన భార్యకు జడ్పీ ఛైర్‌పర్సన్‌గా అవకాశం ఇచ్చారు. వీరు పార్టీలో చేరిన అనంతరం పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఉద్ఘాటించారు. నల్లాల ఓదెలు దంపతులు కాంగ్రెస్‌లో చేరడం శుభసూచక మన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు తిరస్కరించాల్సిన సమయం వచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సమస్యలను సోనియా గాంధీ మాత్రమే తీర్చగలరన్న రేవంత్... ప్రాణహిత ప్రాజెక్టును కాలగర్భంలో కలిపేశారని ఆరోపించారు. తెలంగాణ సమాజం అంతా కాంగ్రెస్ వైపు అడుగులేస్తోందని తెలిపారు. సోనియా గాంధీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ అమలయితే మాదిగలకు న్యాయం జరుగుతందని అంతా బావించారు. కానీ అలా జరగలేదన్నారు. ఓదేలును వాడుకుని వదిలేశారని మండిపడ్డారు. అంతకుముందు సోనియా గాంధీతో కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డి, సీనియర్ నేత దామోదర రాజనరసింహ భేటీ అయ్యారు. సోనియా దగ్గరకు నల్లాల ఓదెలు దంపతులను రేవంత్‌రెడ్డి తీసుకెళ్లారు. అనంతరం ఓదెలు దంపతులకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## కెసిఆర్‌దే చిల్లర రాజకీయం

(మొదటి పేజి తరువాయి) బదలాయించాలన్నదే 73వ రాజ్యాంగ సవరణ ముఖ్య ఉద్దేశమన్నారు. విద్య, వైద్యం సహా 29 అంశాలను గ్రామాలకే బదలాయించాలని రాజ్యాంగం స్పష్టంగా చెబుతున్నా వాటిపై ఎమ్మెల్యేలకు పెత్తనమిచ్చి గ్రామ పంచాయతీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన కేసీఆర్‌ది చిల్లర బుద్ది కాక ఏమనాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇస్తున్న నిధులను కమీషన్ల కోసం కక్కుర్తిపడి పక్కదారి పట్టిస్తూ... గ్రామాలను పూర్తిగా నీరుగారుస్తున్నది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కేసీఆర్ చేతగానితనం వల్ల సర్పంచులు ఉన్న ఆస్తులు అమ్ముకుని అప్పులపాలై ఉపాధి కూలీలుగా, వాచ్‌మెన్లుగా, సెక్యూరిటీ ఉద్యోగులుగా కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పేరుతో వేల కోట్ల కమిషన్లు దండుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కేంద్రంపై విమర్శలు చేయడం సిగ్గు చేటని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా.. వాటిని నెలల తరబడి చెల్లించకుండా కూలీలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

## సేంద్రీయ ఎరువుల సేద్యంతోనే భూసారం

(మొదటి పేజి తరువాయి) మోతాదులో రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం కోల్పోయి పంట నాణ్యత హీనంగా వస్తుందన్నారు. తద్వారా ఆ పంటను స్వీకరించిన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు,. వ్యవసాయ శాఖ ద్వారా భూసార పరీక్షలు చేయించుకుని రైతులు తమ పోలాల్లో ఏ పోషకాలు లోపించాయో తెలుసుకోవచ్చన్నారు. అవసరమైనంత మేరకు నత్రజని పోటాష్‌లు, వినియోగించాలన్నారు అంతేకాకుండా భూమి యొక్క బౌతిక తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు. అధిక మొత్తంలొ రసాయనాలు వాడి భూమిలోని పోషకాలు తగ్గించకుండా భూమిని జాగ్రత్తగా కాపాడు కోవాల్సిన అవసరం రైతులపై ఉందన్నారు. భూసారం తగ్గకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగానే అవలంబించాలన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటేనే నాణ్యమైన పంటు పండే అవకాశం ఉందన్నారు. పంటకు కావాల్సిన పోషకాలను భూమి ఇస్తుందని భూమిని ఆరోగ్యంగా ఉంచేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్మికంపోస్ట్ సబ్సిడీని వినియోగించుకోవాలన్నారు. రైతులకు రాయితీపై వర్మికంపోస్టు వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల ఉద్యానశాఖ అధికారి తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


# అస్సోంలో ఎడతెరిపిలేని వానలు



(మొదటి పేజి తరువాయి) చరియలు విరిగిపడి వరద నీరు పోటెత్తడంతో వేలాది మంది నిరాశ్రయులయ్యారు. 27 జిల్లాల్లో సుమారు 1,089 గ్రామలు నీటమునిగాయి. సుమారు 6 లక్షల మంది వరదల ప్రభావానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్మీ, పారామిలిటరీ బలగాలు, జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, పోలీసులు రంగంలోకి దిగి ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టాయి. ఈశాన్య రాష్ట్రం అసోంను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వరదల ప్రభావానికి ఇప్పటివరకు ఎనిమిది మంది చనిపోయారు. మొత్తం 5 లక్షల మందికి పైగా అసోం ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. అసోంలోని పరిస్థితులపై కేంద్రహోంమంత్రి అమిత్ షా ఆరా తీశారు. అసోం సీఎం హిమంత బిశ్వశర్మతో మాట్లాడారు. కేంద్రం తరపున అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కేరళలో భారీ వర్షాలు పడుతున్నాయి. కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసరగోడ్, పాలక్కడ్, మలప్పురం, త్రిశూర్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచింది. రానున్న 5 రోజులపాటు కేరళలో భారీ వర్షాలు పడే అవకాశముందంది వాతావరణ శాఖ. కన్నూర్, కాసరగోడ్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. భారీ వర్షానికి కర్ణాటక రాజధాని బెంగళూరు వణికిపోయింది. బెంగళూరులో కాల్వలు నిండిపోయాయి. రోడ్లపై నీరు నిలిచింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో వాహన సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఎయిర్ పోర్టుకు వెళ్లే మార్గంలో 4 అడుగుల మేర నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఏపీలోని కృష్ణా జిల్లా ప్రజలు వారం రోజులుగా తీవ్ర ఎండలకు అల్లల్లాడిపోతున్నారు. ఒక్కసారిగా వాతావరణం చల్లగా మారింది. గుడివాడలో ఉదయం నుంచి తేలికపాటి వర్షం పడుతుంది. అసోంలో ఇప్పటి వరకు వరద చేరిన ఇళ్లల్లో చిక్కుకున్న 3,427 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 142 పునరావాస శిబిరాలు, 115 సహాయ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం 48,000 మంది బాధితులకు ఆశ్రయం కల్పించారు. వాన బీభత్సంతో పాటు కొండచరియలు విరిగిపడుతుండటంతో రైల్వే ట్రాక్‌లు, వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నాయి. దీంతో పలుచోట్ల రవాణా వ్యవస్థ స్థంభించిపోయింది. దిమా హసావో జిల్లాలో రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. వరదల ప్రభావంతో ఇప్పటి వరకు 9 మంది మృత్యువాతపడ్డారు. కాచర్‌లో ఇద్దరు, ఉదల్‌గురిలో ఒకరు మరణించగా.. కొండ చరియలు విరిగిపడి దిమా హసావోలో నలుగురు, లఖింపూర్‌లో ఒక్కరు ప్రాణాలు కోల్పోయారు. మరో అయిదుగురు కనిపించకుండా పోయారు. వరద బాధిత జిల్లాలకు అస్సాం ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసిందని ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు. వరద సహాయక చర్యల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్రం రూ. 1,000 కోట్లు మంజూరు చేసిందన్నారు.వరద బాధిత ప్రాంతాల్లో నిత్యావసర వస్తువుల సరఫరాను కొనసాగించేందుకు, కమ్యూనికేషన్ మార్గాలను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైల్వే లింక్ పునరుద్ధరించడానికి దాదాపు 45 రోజులు పడుతుందని, రెండు-మూడు రోజుల్లో రోడ్డు కనెక్టివిటీని పునరుద్ధరిస్తామని సీఎం తెలిపారు. ప్రస్తుతం కంపూర్, ధర్మతుల్ వద్ద కోపిలి నది, నంగ్లముర ఘాట్ వద్ద దిసాంగ్ నది, ఏపీ ఘాట్ వద్ద బరాక్ నది, కరీంనగర్ వద్ద కుషియారా నది ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. అయితే రానున్నఈ ప్రాంతంలో విస్తృతంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని గౌహతి ఆధారిత ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. జిల్లాలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని, రానున్న రెండు రోజుల పాటు వర్షాలు మరింత కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. కాగా శుక్రవారం నుంచి ఈ ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు కొద్దిగా మెరుగుపడవచ్చని తెలిపింది. వరదనీరు పోటేత్తడంతో దిమా హసావ్ ప్రాంతంలోని హావ÷-లాంగ్ రైల్వే స్టేషన్ పూర్తిగా నీటిలో మునిగిపోయింది. స్టేషన్‌లోని రెండు రైళ్లు పూర్తిగా నీళ్లలో మునిగిపోయాయి. గౌహతి-సిల్చార్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన కొన్ని బోగీలు తిరగబడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ముందే ప్రమాద తీవ్రతను అంచనా వేసిన అధికారులు ప్రయాణికులను సురక్షితంగా తరలించడంతో ప్రాణ నష్టం తప్పింది. రైల్వే అధికారులు 29 రైళ్లను నిలిపివేశారు. ప్యాసింజర్ రైళ్లలోని ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## రాష్ట్ర పండుగగా భాగ్యరెడ్డి వర్మ జయంతి

అధికారికంగా నిర్వహించనున్న ప్రభుత్వం



**హైదరాబాద్, మే 19 (అక్షర వెలుగు):** జీవితమంతా దళితుల అభివృద్ధికి కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 22న భాగ్యరెడ్డి వర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. అన్ని జిల్లా కేంద్రాల్లో వర్మ జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 1906-33 మధ్య కాలంలో హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత పాఠశాలలను భాగ్యరెడ్డి వర్మ స్థాపించారు. బాలికల విద్య కోసం విశేష కృషి చేశారు. 1906లో ఇసామియా బజార్‌లో బాలికల విద్య కోసం జగన్ మిత్రమండలి ఏర్పాటు చేశారు. 1910లో జగన్ మిత్రమండలి కార్యాలయంలో మొట్టమొదటగా ప్రాథమిక పాఠశాల స్థాపించాడు భాగ్యరెడ్డి. అలా ఏడు పాఠశాలలు వరుసగా ఏర్పాటు చేసి, 1922లో రెసిడెన్సీ మెమోరియల్ దగ్గర మరో పాఠశాలను 30 మంది బాలురతో ప్రారంభించారు. ఇలా మొత్తం మీద ఆది హిందూ పాఠశాలల సంఖ్య 26 కు చేరింది. ఈ 26 పాఠశాలల్లో దాదాపు 2500 మంది విద్యార్థులు అభ్యసించేవారు.

శుక్రవారం । 20 । మే । 2022
www.aksharavelugu.com

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక



# జిల్లా టెలికం బోర్డ్ మెంబర్‌లుగా ఐదుగురు బిజెపి శ్రేణుల నియామకం

### ఉత్తర్వులు అందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్



**కరీంనగర్, మే 19 (అక్షర వెలుగు):** కరీంనగర్ జిల్లాకు చెందిన ఐదుగురు బీజేపీ బాధ్యులు జిల్లా టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబర్ గా నియమితులయ్యారు. కరీంనగర్ జిల్లా బిజెపి శాఖకు చెందిన జిల్లా మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , జిల్లా ఉపాధ్యక్షుడు మాడ వెంకటరెడ్డి, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు ఎండి సమీ పర్వేజ్, జిల్లా నాయకులు చేన్నమాధవుని నరసింహ రాజు, మహిళా మోర్చా నాయకురాలు మామిడి చైతన్య లను టెలికాం బోర్డు అడ్వైజరీ సభ్యులుగా నియమించినట్లు కేంద్ర కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ జారీచేసిన నియామకపు ఉత్తర్వులను గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ వారందరినీ సత్కరించి అభినందించారు. జిల్లా టెలికం బోర్డ్ మెంబర్ లుగా తమకు అవకాశం కల్పించిన ఎంపీ బండి సంజయ్‌కి ఈ సందర్భంగా వారందరూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు కరీంనగర్ జిల్లా బిఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో నియామక ఉత్తర్వులు తో రిపోర్టు చేసి , టెలికాం జిఎం ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో బిఎస్ఎన్ఎల్ బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.

# కేసీఆర్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల వ్యతిరేకత వల్లే పల్లె.. పట్టణ ప్రగతి వాయిదా

కేటిఆర్ జిల్లాలో సర్పంచ్ లు అప్పుల పాలై రాజీనామా చేస్తామనడమే అసమర్థ పాలనకు నిదర్శనం..

ఉద్యోగులకు..పెన్షనర్లకు జీతాలు, వృద్ధులు, వికలాంగులకు ఆసరా పెన్షన్లు వస్తాయో.. రావో తెలియని దుస్థితి..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు.. వసతులు లేక రైతులు విలవిల..

పౌరసఫరాల మంత్రి జిల్లాలో మందకొడిగా కొనుగోళ్లు..రైతులకు ధాన్యం డబ్బులు రాక ఇబ్బందులు

బల్దియా పరిధిలో అభివృద్ధి పనులు.. పల్లెల్లో నిర్మించిన రోడ్లు.. డ్రైనేజీలు అశాస్త్రీయంగా ఉన్నాయి..

మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని భూములు కబ్జాకు గురవుతున్నాయి.ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలా బల్దియా..

ఈనెల 21 నుండి రచ్చబండ ద్వారా కరీంనగర్ నియోజకవర్గంలో వరంగల్ డిక్లరేషన్ ను విస్తృతంగా జనంలోకి తీసుకెళ్తాము

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మే 19 (అక్షర వెలుగు):** గతంలో పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల లో జరిగిన పనులకు బిల్లులు రాక సర్పంచ్ లు.కౌన్సిలర్లు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేసే పరిస్థితిని గమనించి, నిధుల లేమితో గతంలో ఇచ్చిన పనులు జరుగక పోవడం వల్ల ప్రజలు పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలను బహిష్కరిస్తారని, ఎమ్మెల్యే లను, మంత్రులను నిలదీస్తారనే ఇంటలిజెన్స్ సమాచారంతోనే ఎండల సాకు కారణం చూపి వాయిదా వేయడం జరిగిందని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు రాజీనామా లు చేస్తామని, మరోచోట భిక్షాటన చేస్తూ, ఇంకోచోట ఆత్మహత్య లు చేసుకునే దుస్థితి నెలకొందని, కేసీఆర్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనంగా మారిందని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడ్డతర్వాత ధనిక రాష్ట్రం గా ఉన్న తెలంగాణ కుటుంబ పాలనలో దోపిడీకి గురవు తున్నదని, రాష్ట్రాన్ని అప్పుల ఉభీలోకి నెట్టారనీ ఉద్యోగులు, పెన్షనర్లకు, వృద్ధులు, వికలాంగులకు ఆసరా పింఛన్లు వస్తాయో రావో తెలియకుండా ఉందన్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్వంత జిల్లాలో, కరీంనగర్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా కొనసాగుతున్నాయని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నిలువ నీడ, కనీస సౌకర్యాలు, వసతులు లేక విలవిల లాడుతున్నారని, ధాన్యం అమ్మిన డబ్బులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. గంగుల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్సవ విగ్రహం అయ్యారని, నగరం లో జరుగుతున్న పనులు అశాస్త్రీయంగా ఉన్నాయని, నగరంలో స్మార్ట్ సిటీ పనులు ఇష్టానుసారంగా చేశారని ఆరోపించారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూమి కబ్జా పై విచారణ జరిపించాలని, బల్ దియా ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలా తయారైందని తాను ఆనాడే చెప్పానని గుర్తు చేశారు. వరంగల్ డిక్లరేషన్ ను ఈనెల 21 నుండి కరీంనగర్ నియోజకవర్గంలో విస్తృతంగా జనంలోకి రచ్చబండ కార్యక్రమం ద్వారా తీసుకెళుతామని, కరీంనగర్ లో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా శ్రమిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో శ్రావణ్ నాయక్, సయ్యద్ అఖీల్, లింగంపెల్లి బాబు, కుర్ర పోచయ్య, సత్యనారాయణ రెడ్డి, ముక్కా భాస్కర్, ధీకొండ శేఖర్, ఏజ్రా, దన్నసింగ్, పొరండ్ల రమేశ్, బాలబద్రి శంకర్, ఆస్తపురం రమేశ్, జీడీ రమేశ్, అజ్మత్, శహింషా, శబనా మహమ్మద్, ఆమెర్, జీలకర్ర రమేశ్, మొసళ్ళ రాంరెడ్డి, మంద వెంకట్ రెడ్డి, మేకల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంస్కృతి..సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది

మానవత్వమే మన అభిమతమని చాటాలి

అంజుమన్ తరఖి ఉర్దూ ఈద్ మిలాప్ కార్యక్రమంలో వక్తల పిలుపు




**కరీంనగర్, మే 19 (అక్షర వెలుగు):**దేశ సంస్కృతి..సాంప్రదాయాలను కాపాడుకుంటూ..మానవతా దృక్పథంతో మెదళాలని అంజుమన్ తరఖి ఉర్దూ సెక్రటరీ సమద్ నవాబ్ అన్నారు. గురువారం నగరంలోని పికాక్ కాన్ఫరెన్స్ హాల్లో అంజుమన్ తరఖి ఉర్దూ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ వర్గాలు లేని, కుల, మత రహిత నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. సమాజంలో పెరుగుతున్న సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు సామాజిక కార్యక్రమాలతో నిత్యం ప్రజలను మేలుకొలుపుతూ అంజుమాన్ తరఖి ఉర్దూ అహర్నిశలు పాటు పడుతోందని అన్నారు. ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో దేశం వర్గం, కులం, మతం అనే అనేక అంశాలు బడుగు బలహీన వర్గాలకు బలవంతంగా అపాదించి ఇబ్బందులు సృష్టించాలని కొన్ని శక్తులు ప్రేరేపిస్తున్నామని, ఇటువంటి క్లిష్టమైన స్థితిలో అఖండ భారతావనిలో శాంతి, సౌభ్రాతృత్వం, సమైక్యత, సామరస్యాన్ని పెంపొందించే విధంగా, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాటు పడాలని పిలుపు నిచ్చారు. మానవ సేవయే మాధవ సేవ అని, సర్వమత సారం ఒక్కటేనని చాటి చెపుతూ ఈద్ మిలాప్ కార్యక్రమం ద్వారా హిందూ, సిక్కు, క్రిస్టియన్, బుద్ధిజం వంటి అన్ని ధర్మాలకు సంభందించిన ధార్మిక పండితులను ఒకే తాటిపైకి తీసుకొచ్చి..దేవుడు ఒక్కడే..సర్వ మతాల సారం ఒక్కటేనని చాటి చెప్పడం జరుగుతుందన్నారు. గంగా జమునా తెహజీబ్ ను పెంపొందించి, భారత దేశ విశిష్టతను కాపాడుకునేందుకు సమాజములోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రమాజన్ పండుగ విశిష్టతను ఖైరోద్దీన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్, ప్రముఖ వేద పండితులు శ్రీనివాస శర్మ, హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హఖ్, జమాతే ఇస్లామీ అధ్యక్షుడు ఖైరోద్దీన్, పాస్టర్ తిమోతి జయరాజ్, ముఫ్తి ఖాజా అలీమోద్దీన్, హాఫిజ్ మన బత్ శాఖాన్, ముఖయ్యర్ శాఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నేత బండి సంజయ్ పై మేయర్ సునీల్ రావు ఫైర్



**కరీంనగర్, మే 19 (అక్షర వెలుగు):** బండి సంజయ్ పార్లమెంట్ సభ్యునిగా బాధ్యతలను మరిచిపోయి కరీంనగర్ నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా పిచ్చి పట్టిన వాడిలా నోటికి ఏదివస్తే అదే మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తిరుగుతున్నారని మేయర్ సునిల్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో కంపెనీలను తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో ముందుకు తీసుకెల్తున్న పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ పై అనవసరపు ఆరోపనలు చేస్తున్నారని మండిపడ్డారు. కేటిఆర్ పై బండి సంజయ్ చేస్తున్న అసత్యపు ఆరోపనలను తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ లోని ఒ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గురువారం రోజు మీడియా సమావేశంలో మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ. బీజేపి నేత బండి సంజయ్ పొరపాటు, గ్రహపాటున కరీంనగర్ ఎంపిగా గెలిచారని ఎద్దేవ చేశారు. జిల్లా మంత్రి గంగుల కమలాకర్ పై రెండు సార్లు చిత్తు చిత్తుగా ఓడిపోయి.సింపతి పై ఎంపిగా గెలిచారని అన్నారు. కరీంనగర్ నియోజక వర్గానికి ఒక్క రూపాయికూడ తేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా దుష్ప్రచారం చేస్తూ. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సంజయ్ చేస్తున్న వాక్యలను చూసి ప్రజలు కమెడియన్ మాటలని నవ్వుకుంటున్నారని అన్నారు. ఉన్నత చదువు చదివి ఉద్యోగం చేస్తూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగాన్ని వదిలి వచ్చిన ఘన చరిత్ర మంత్రి కేటిఆర్ దని అన్నారు. 2006 నుండి 2014 వరకు జరిగిన తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనబడని చరిత్ర ఎంపి బండి సంజయ్ దని ఎద్దేవ చేశారు. 8 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో కంపెనీల పెట్టుబడులకు నిలయంగా చేసి వందల కంపెనీలను తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన నాయకత్వం మంత్రి కేటిఆర్ దన్నారు. ఎన్నో ఐటీ కంపెనీలు రాష్ట్రానికి రావడం మంత్రి కేటిఆర్ నాయకత్వ మటిమ అన్నారు. అలాంటి రాష్ట్రాన్ని బీజేపి ప్రభుత్వం, బండి సంజయ్ అదోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి గానీ కరీంనగర్ నియోజకవర్గానికి గానీ కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తేకుండా. అభివృద్ధి అంటే అర్థం తెలియని వ్యక్తి బండి సంజయ్ అని ఆరోపించారు. దేశంలో ఎన్నో ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ... పరిశ్రమలను మూసివేస్తున్న ప్రభుత్వం బీజేపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అడ్డు పుల్లలు వేస్తూ...అబద్దాలతో పబ్బం గడుపుకుంటూ... నిరుద్యోగులను తప్పు దోవ పట్టిస్తున్న నీకు మంత్రి కేటిఆర్ ను విమర్శించే హక్కులేదని హెచ్చరించారు. కేటిఆర్ ను విమర్శించే స్థాయి బండి సంజయ్ కి లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి... వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించి ఎన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తే... అబద్దాలు, అసత్య ప్రచారంతో రాజకీయ పబ్బం గడుపుతున్నారని మండి పడ్డారు. పార్లమెంట్ సభ్యునిగా మీరు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు బీజేపి ప్రభుత్వం కారణం కాదా..? అని ప్రశ్నించారు. నిత్యవసర ధరలు, పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరిచిన పార్టీ బీజేపి పార్టి అని మండిపడ్డారు. ఏ రోజైన పేదల పక్షాణ నిలబడి మాట్లాడావా...? బండి సంజయ్ అంటూ ప్రశ్నించారు. మీ పతనానికి ఆరంభం అయింది మీ మాటలు ప్రజలు నమ్మె స్థితిలో లేరు మీకు సరైన బుద్ధి చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త బిచ్చ గాడు పొద్దు ఎరగనట్టు గా బండి సంజయ్ తీరు ఉందన్నారు. రైతులకు వరి వేయండి నేను వడ్లు కొనిపిస్తా అని కోతలు కొసావ్... ఏ రోజు అయినా ధాన్యం కొనుగోళ్ళ గురించి మాట్లాడావా...? రైతుల పరి స్థితి ఎలా ఉందో తెలుసుకున్నావా...? అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వం, టీఆర్ఎస్ పార్టీ ప్రజలు, రైతుల పక్షాన పోరాటం చేసే పార్టీ అని మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు కంసాల శ్రీనివాస్, దిండిగాల మహేష్, బుచ్చిరెడ్డి, తోట రాములు, బండారి వేణు, నాంపెల్లి శ్రీనివాస్, అంజయ్య, కుర్ర తిరుపతి, జంగిలి సాగర్, టీఆర్ఎస్ నాయకులు అర్ష మల్లేశం, నక్క కృష్ణ, కాశెట్టి శ్రీనివాస్, తుల బాలయ్య, పిట్టల శ్రీనివాస్, ఖరీం, ఉయ్యాల శ్రీనివాస్, బాలరాజు, అనిల్, హామీద్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రథమ వర్ధంతికి హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి



**ములుగు, మే 19 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని రివర్స్ కాలనీ లో రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు వల్లపు పుల్లయ్య ప్రథమ వర్ధంతి కి హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు కీర్తిశేషులు వల్లపు పుల్లయ్య శిష్యులు ప్రభుత్వ రిటైర్డ్ ఉపాధ్యాయుడు పుల్లయ్య కుమారులైన రాజు రమేష్ మోహన్ లను పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు ముంజల భిక్షపతి గౌడ్ మైనార్టీ నాయకులు ఎండి జాఫర్ రజక సంఘం నాయకులు డాక్టర్ చల్లగురిగిల భాస్కర్ మాట్లాడుతూ పుల్లయ్య సార్ మా గురువు అని వారు అన్నారు మేము చిన్నతనములో ఒకటవ తరగతి లో మాకు చదువు చెప్పేవారు అని ప్రజా సంఘ నాయకులు అన్నారు పుల్లయ్య సారు మా గురువు అని వారు అన్నారు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు పుల్లయ్య సార్ అని ముంజల బిక్షపతి చల్ల గురు గిల్లా భాస్కర్ ఎండి జాఫర్ అన్నారు మేము చిన్నతనములో మొదటగా సర్వాపూర్ గ్రామంలో ఒకటవ తరగతి 1980వ సంవత్సరంలో మాకు చదువు చెప్పినారు అని వారు అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, మే 19 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామానికి చెందిన మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టర్ మరియు సీనియర్ నాయకులు మెరుగు రమేష్ - కనకలక్ష్మి ల కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ కుమారుడు భవిష్యత్తులో ప్రయోజకుడు గా ఎదిగి మంచి నాయకుడు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తెళ్ళ హరి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణచందర్ చపాల నరేందర్ రెడ్డి పడిదల సాంబయ్య మూల కుమార్ గుండారపు రవి తళ్ళ శ్రీను జొన్నలగడ్డ మోహన్ రెడ్డి పొన్నం సాయి పిరీల శ్రీను తదితరులు పాల్గోన్నారు.

# పేద ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, మే 19 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ములుగు మండలం పత్తి పెల్లి గ్రామానికి చెందిన జూపాక శ్రీ నిత్య ఇటీవలే ఎంబీబీఎస్ లో సీటు సాధించగా సీతం పేట సొసైటీ వారి సహకారం తో 40వేల ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత కుటుంబం లో పుట్టిన ఆణిముత్యం శ్రీ నిత్య కష్ట పడి చదివి ఉన్నత చదువులు చదువుకోవడానికి పేదరికం అడ్డు కాదు అని దృడ సంకల్పంతో ఎంబీబీఎస్ లో సీటు సాధించిన శ్రీ నిత్య ఎంబీబీఎస్ పూర్తి చేసి పేద ప్రజలకు సేవ చేయాలని ఆర్థిక సాయం అందించిన సేతం పేట సొసైటీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా బుస్సా పూర్ మాజీ సర్పంచ్ యాదగిరి సహకార సంఘం డైరెక్టర్ మాధవ రెడ్డి ఆర్శం రఘు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో రక్తదాన శిబిరం



**కరీంనగర్, మే 19 (అక్షర వెలుగు):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గురువారంనాడు రక్తదాన శిబిరం జరిగింది. అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్, ఆర్మడ్ రిజర్వ్ ఏసిపి సి ప్రతాప్ లు రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. కమీషనరేట్ కేంద్రంలోని వివిధ విభాగాలకు చెందిన 32 మంది పోలీసులు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (పరిపాలన) కిరణ్, ల్యాబ్ అసిస్టెంట్ అబ్దుల్లా లతోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రియుడితో జవాన్ భార్య రాసలీలలు

(మొదటి పేజి తరువాయి) భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మధుసూధన్ భార్యకు జ్ఞానేశ్వర్ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ క్రమంలోనే ప్రియుడిని భర్తగా పరిచయం హైదరాబాద్, రెహ్మత్‌నగర్‌లోని యాదగిరి నగర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకుంది. తాజాగా ఆమె ప్రియుడితో కలిసి ఉండగా.. ఆమె భర్త అనుకోకుండా ఇంటికి వచ్చాడు. తన భార్యను పరాయి పురుషుడితో చూసి అవాక్కయ్యాడు. వెంటనే తేరుకుని బయటి నుంచి తలుపుకు గడియ పెట్టి తాళం వేశాడు. నేరుగా వెళ్లి మధుసూధన్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# గ్రూప్-4 పోస్టుల నియామక పక్రియపై సిఎస్ సమీక్ష

(మొదటి పేజి తరువాయి) పక్రియపై చర్చించారు. ఈ నెల 29వ తేదీ లోపు టీఎస్‌పీఎస్సీకి వివరాలు పంపాలని అన్ని శాఖల ఉన్నతాధికారులకు సీఎస్ సోమేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే గ్రూప్ -1తో పాటు పోలీసు కానిస్టేబుల్స్, ఎస్ఐ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు చదువుల్లో నిమగ్నమైపోయారు. ఇక గ్రూప్-4 నోటిఫికేషన్ కూడా త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

# పంజాబ్ కాంగ్రెస్ నేత సిద్ధుకు సుప్రీం షాక్

(మొదటి పేజి తరువాయి) ఒక సంవత్సరం శిక్ష విధిస్తూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. 30 ఏళ్ల క్రితం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన కేసులో సిద్ధూ నేరస్థుడు అనడానికి తగిన ఆధారాలేవీ లేవనే కారణంతో 2018 మేలో సుప్రీంకోర్టు ఆయనకు జైలు శిక్ష లేకుండా కేవలం 1000 రూపాయలు జరిమానా విధించింది. అయితే ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేసిన బాధితుడి కుటుంబం.. మరోసారి అత్యున్నత న్యాయస్థానంలో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో సుప్రీం.. మరోసారి సిద్ధూ కేసుపై దృష్టిసారించింది. 1998 నాటి కేసులో సిద్ధూ నేరస్థుడేనా, కాదా అనే కోణంలో మరోసారి విచారణ చేపట్టింది. అయితే ఈ కేసులో ఆయనను నేరస్థుడిగా పరిగణించిన సుప్రీం కోర్టు.. సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.1988, డిసెంబర్ 27న రోడ్డుపై సిద్ధూకు, గుర్నామ్ సింగ్ అనే 65 ఏళ్ల వృద్ధుడికి మధ్య ఘర్షణ జరిగింది. ఈ గొడవలో గుర్నామ్ సింగ్ అనే వృద్ధుడిని సిద్ధూ క్షణికావేశంలో తలపై కొట్టడంతో ఆ వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు. పాటియాలాలోని ట్రాఫిక్ జంక్షన్ దగ్గర ఈ ఘటన జరిగింది. ఆ వృద్ధుడిని వాహనంలో నుంచి బయటకు లాగి మరీ సిద్ధూ పిడిగుద్దులతో దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైన గుర్నామ్ సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ కేసును విచారించిన ట్రయల్ కోర్టు సెప్టెంబర్, 1999లో నవజోత్ సింగ్ సిద్ధూను, అతని స్నేహితుడు సంధూను నిర్దోషులుగా తేల్చుతూ తీర్పిచ్చింది. బాధిత కుటుంబం హైకోర్టును ఆశ్రయించడంతో ట్రయల్ కోర్టు తీర్పును హైకోర్టు పక్కకు పెట్టింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నవజోత్, అతని స్నేహితుడు సుప్రీం కోర్టుకు వెళ్లారు. 2007లో ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం స్టే విధించిన సుప్రీం సిద్ధూకు సెక్షన్ లు చేసింది. ఈ రివ్యూ పిటిషన్‌ను విచారించిన అత్యున్నత న్యాయస్థానం వెయ్యి రూపాయల జరిమానాతో పాటు ఏడాది జైలు శిక్ష విధిస్తూ 34 ఏళ్ల నాటి కేసులో సుప్రీం తీర్పును వెలువరించింది. గుర్నామ్ సింగ్ బంధువు దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను జస్టిస్ ఏఎమ్ ఖాన్విల్కర్, ఎస్‌కే కౌల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణకు అనుమతించింది. తాజాగా ఈ తీర్పును వెలువరించింది. ఇక, ఈ తీర్పుపై సిద్ధూ స్పందించారు. కోర్టు ఇచ్చిన తీర్పుకు శిరసావహిస్తానంటూ ట్వీట్ చేశారు.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు

(మొదటి పేజి తరువాయి) తవ్వకాలు జరిపిన గుర్తు తెలియని వ్యక్తులు.. ఓ మూటను పక్కన పడేసి వెళ్లారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు... మూటలో మృతదేహం ఉందేమోనని తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికుల ఫిర్యాదు మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు... మూటను విప్పగా అందులో పలుగు, పార లభ్యమయ్యాయి. తవ్వకాలు జరిపిందెవ్వరు, ఎందుకోసం గుంత తీశారు అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# నేడు నల్లగొండలో పవన్ కళ్యాణ్ పర్యటన

(మొదటి పేజి తరువాయి) పవన్ స్వయంగా అందజేయనున్నారు. ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి మెట్టుగూడా అంబేద్కర్ చౌరస్తా, ఎల్బీ నగర్ మీదుగా నల్గొండకు రానున్నారు. చౌటుప్పల్ సమీపంలోని లక్కారం గ్రామంలో కొంగర సైదులు కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్ పరామర్శించనున్నారు. సూర్యాపేట మీదుగా కోదాడలో కడియం శ్రీనివాసరావు కుటుంబాన్ని పవన్ పరామర్శించనున్నారు.

# మరోమారు మోడీ తరహా బాదుడు

(మొదటి పేజి తరువాయి) భారం మోపింది. సామాన్యుడిపై గ్యాస్ సిలిండర్ ధర పెరుగుదల రూపంలో మరో భారం పడింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల సిలిండర్ ధర మరోసారి పెరిగింది. గ్యాస్ బండ ధరను రూ.3.50 పెంచారు. అలాగే వాణిజ్య సిలిండర్ ధరను రూ.8 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పటికే నిత్యావసరాలు, పెట్రో ఉత్పత్తుల భారాన్ని మోస్తున్న సామన్యులపై తాజా పెరుగుదలతో మరింత భారం పడనుంది.ఈనెలలో గ్యాస్? ధరలు పెరగడం ఇది రెండోసారి. మే 7న సిలిండర్?పై రూ.50 చొప్పున పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకన్నాయి. అంతకుముందు మార్చి 22న కూడా 50 రూపాయలు పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. తాజా నిర్ణయంతో సబ్సిడీ లేని 14.2 కిలోల ఎల్?పీజీ సిలిండర్? ధర రూ. 1003కు చేరింది. గృహావసరాలకు వినియోగించే గ్యాస్ బండపై రూ.3.50, వాణిజ్య అవసరాలకు వాడే సిలిండర్‌పై రూ.8 వడ్డిస్తూ నిర్ణయం తీసుకున్నది. దీంతో దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.వెయ్యి దాటింది. తాజా పెంపుతో ఢిల్లీ, ముంబైలో గృహావసరాలకు ఉపయోగించే 14 కిలోల సిలిండర్ ధర రూ.1003కు చేరింది. అదేవిధంగా కోల్‌కతాలో రూ.1029, చెన్నైలో రూ.1018.5, హైదరాబాద్‌లో 1056కు పెరిగింది. ఈ నెల 7న సిలిండర్‌పై రూ.50 పెంచిన విషయం తెలిసిందే. ఇక 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.8 పెంచడంతో రూ.2364కు చేరింది. 19 రోజుల వ్యవధిలో వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ ధర పెరగడం ఇది రెండోసారి. ఈ నెల 1న సిలిండర్‌పై రూ.102.50 భారం మోపిన విషయం విధితమే.

# కల్లాలలో రైతుల కన్నీళ్లు



(మొదటి పేజి తరువాయి) అనేకమంది రైతులు వారు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదని కనీసం పెట్టుబడి కూడా రావడం లేదని,వడ్ల కుప్పలకు సరిపడ తాడిపత్రి కూడా లేని దుస్థితి, అదేవిధంగా ఈ మధ్య ఒక అమాలి వడ దెబ్బతో కూడా చనిపోవడం జరిగింది. ఐకేపీ కేంద్రంలో ధాన్యాన్ని తీసుకొచ్చి ఐకెపి ప్రతినిధులపై పైన ఆధారపడి ఎదురుచూస్తున్నారు. ఇదే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ ఐకేపీ కేంద్రాల్లో ఉన్నా ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ ఇందిరా శోభన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమం లాగా రైతుల పక్షాన నిలబడుతూ వెంటనే రాష్ట్రంలో ఉన్నటువంటి 6854 సెంటర్ లో ఉన్నటువంటి రైతులకు బాసటగా నిలుస్తూ వారి వరి ధాన్యాన్ని వెంటనే కోని న్యాయం చేలాని, మరో పది రోజుల్లో వ్యవసాయ పనులు మొదలు కానున్నాయి అనీ రైతులను రాజులు చేస్తాం, రైతు రాజ్యం తేస్తాం అన్నటువంటి ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్ల కు మద్దతు ధర ఇచ్చి వారందర్నీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు సురేష్ తాళ్లపల్లి, మహమ్మద్ ఆలీ, పప్పల సుధాకర్, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ హరిప్రసాద్ గౌడ్, సయ్యద్ గఫార్ , వరంగల్ తూర్పు ఇంచార్జి ముత్తు లింగం అదేవిధంగా వివిధ జిల్లాల ప్రతినిధులు మెదక్ జిల్లా నాయకులు మండల నాయకులు అనేక మంది రైతులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




# చలన చిత్రం




## 1200 కోట్ల వసూళ్లలో కెజిఎఫ్-2

కన్నడ స్టార్ హీరో యశ్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో వచ్చిన చిత్రం కేజీఎఫ్ ఎంత సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఇటీవలే కేజీఎఫ్ చాప్టర్ 2 సైతం రిలీజైన బాక్సాఫీస్ వద్ద కలెక్షన్లు సాధిస్తూ దూసుకుపోతుంది. ఎలాంటి అంచనాలూ లేకుండా ప్రేక్షకుల ముందుకు వచ్చిన కేజీఎఫ్ 1, ఎవరూ ఊహించని రీతిలో సక్సెస్ ను సొంతం చేసుకుంది. దాంతో చాప్టర్ 2పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే దర్శకుడు ప్రశాంత్ నీల్ సృష్టించిన మాస్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ చిత్రంగా పేరు తెచ్చుకొని, విజయ దుందుభి మోగించింది. ఇక కలెక్షన్ల విషయానికొస్తే అమీర్ ఖాన్ నటించిన దంగల్, ప్రభాస్ హీరోగా వచ్చిన బాహుబలి చిత్రాల తర్వాత ఆ స్థాయి వసూళ్లు రాబట్టింది కేజీఎఫ్ 2 మాత్రమే. బాలీవుడ్ చరిత్రలో ఇప్పటి వరకు అత్యధిక కలెక్షన్స్ సాధించిన రెండో చిత్రంగా 'కేజీఎఫ్ ఛాప్టర్ 2' మూవీ నిలిచింది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగాఈ మూవీ ఇప్పటివరకూ రూ.1200 కోట్లు కొల్లగొట్టి రికార్డు సృష్టించింది. అంతే కాదు ఈ క్లబ్‌లో చేరిన మూడో భారతీయ సినిమాగా నిలిచి అందర్నీ ఆకర్షిస్తోంది. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో ఎన్నో కొత్త సినిమాలు రిలీజ్ అవుతున్నా అవేవీ కేజీఎఫ్ 2 వసూళ్లపై ప్రభావం చూపకపోవడం గమనార్హం. ఇది ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో ఈ సినిమా మరిన్ని రికార్డు కొల్లగొడుతుందని సినీ అభిమానులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో విశేషమేమిటంటే కేజీఎఫ్ 2 సినిమా ఇంతటి భారీ విజయం సొంతం చేసుకోవడంతో రాఖీభాయ్ ఫ్యాన్స్ తెగ సంబరపడుతున్నారు. సినిమా విడుదలై నెల రోజులు గడుస్తున్నా బాక్సాఫీస్ వద్ద కేజీఎఫ్ 2 దండయాత్ర సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతుండడం చెప్పుకోదగిన విషయం.

## పాన్ ఇండియా లెవల్లో సినిమాల విడుదల

### హీరోలకు దాసోహమంటూ ఆదరిస్తున్న ప్రేక్షకులు



ఈ మధ్య విడుదలవులున్న సినిమాలన్నీ పాన్ ఇండియాలెవల్లో విడుదలవుతున్నాయి. అలాగే కలెక్షన్లలోనూ దూసుకుపోతున్నాయి. ప్రజలు కరోనాతో అల్లాడినా తమ హీరోలకు మాత్రం కాసులు కురిపిస్తున్నారు. భయంతో సినిమాలు విడుదల చేసినా హీరోలు మాత్రం కోట్ల సంపాదనల్లో దూసుకు పోతున్నారు. మెగాస్టార్ చిరంజీవి, పవన్ కళ్యాణ్, ప్రభాస్, రామ్‌చరణ్ ,ఎన్టీఆర్, అల్లు అర్జున్,మహేశ్ బాబు లాంటి స్టార్ హీరోల సినిమాలు విడుదలవ్వడం..అంతే రేంజ్‌లో కలెక్షన్లు సాధించడం జరుగుతున్నాయి. సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్స్, సాంగ్స్‌ను బట్టి ఆడియన్స్, ఆ మూవీ ఏ రేంజ్‌లో హిట్ అవుతుందో అని రిలీజ్ కన్నా ముందే ఎవరి లెక్కలు వాళ్ళు వేస్తూ ఉంటారు. అదే విధంగా సినిమా విడుదలైన తొలిరోజే రాబట్టిన వసూళ్లను బట్టి, ఆ హీరో క్రేజ్ ఏంటో, ఆ సినిమా ఏ రేంజ్‌లో హిట్ అవుతుందో.. అని కూడా అంచనాలు వేస్తుంటారు ఫాన్స్. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో విడుదలయ్యే ప్రతి సినిమా కూడా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ అయ్యేలా చూసుకుంటున్నారు దర్శక నిర్మాతలు. అందుకే, కలెక్షన్స్ కూడా ఆ స్థాయిలోనే వస్తున్నాయి. విడుదలైన మొదటి రోజే, కోట్లలో కలెక్షన్స్‌ను రాబడుతున్నాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో విడుదలైన తొలిరోజే కోట్లలో భారీ కలెక్షన్స్‌ను రాబట్టిన టాప్ 10 తెలుగు సినిమాలు భారీగానే కలెక్షనలను రాబట్టాయి. రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ నటించిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైంది. ఈ మూవీ మొదటి రోజే 135 కోట్ల కలెక్షన్లను రాబట్టి, బాహుబలి రికార్డులని కూడా బద్దలు కొట్టింది. బాహుబలి 2, తొలిరోజే 123 కోట్ల షేర్‌ను రాబట్టి సెకండ్ ప్లేస్‌లో ఉంది. సాహో రిలీజయిన తొలిరోజే 73.64 కోట్ల షేర్ రాబట్టి థర్డ్ ప్లేస్‌లో ఉండగా... మెగాస్టార్ చిరంజీవి నటించిన పాన్ ఇండియన్ మూవీ సైరా నరసింహారెడ్డి, విడుదలైన తొలి రోజే 53.72 కోట్ల కలెక్షన్లను రాబట్టి 4వప్లేస్‌లో ఉంది. ఆ తర్వాత ఆరు, ఏడు స్థానాలలో మహేష్ బాబు సర్కారు వారి పాట 36.01 కోట్లు, సరిలేరు నీకెవ్వరు 43.16 కోట్ల చిత్రాలు నిలిచాయి. వీటి తర్వాత 8వ ప్లేస్‌లో, భారీ అంచనాలతో విడుదలైన రాధే శ్యామ్ 40 కోట్లు సాధించింది. పవన్ కళ్యాణ్ నటించిన అజ్ఞాతవాసి సినిమా విడుదలైన మొదటి రోజే 39.30 కోట్ల కలెక్షన్లను రాబట్టి 9వ ప్లేస్‌లో ఉంది. ఈ లిస్టులో 10వ ప్లేస్‌లో మన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఉన్నాడు. పుష్ప సినిమా విడుదలైన మొదటి రోజే 38.49 కోట్ల షేర్ రాబట్టింది. మొత్తంగా తమ అభిమాన సినిమాలను ప్రేక్షకుల టిక్కెట్ల రేట్లు పెంచినా చూస్తున్నారని తెలిపోయింది. ఇటీవల విడుదదలయిన కెజిఎఫ్-2 కూడా కలెక్షన్లలో దూసుకు పోయింది.

## దయచేసి అసత్యాలు ప్రచారం చేయకండి

### జీవితారాజశేఖర్ ఆవేదన



జీవితా రాజశేఖర్ దర్శకత్వంలో రాజశేఖర్ హీరోగా నటించిన చిత్రం 'శేఖర్'. బీరం సుధాకర్‌రెడ్డి, శివానీ రాజశేఖర్, శివాత్మికా రాజశేఖర్, వెంకట శ్రీనివాస్ బొగ్గరం నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ సినిమాను ముత్యాల రాందాస్ ఈ నెల 20న రిలీజ్ చేస్తున్నారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చేపట్టిన ఓ ఈవెంట్‌లో జీవిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. తమ కులాన్ని కించపరిచిందంటూ ఓ వర్గం ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆమె బహిరంగంగా క్షమాపణ చెప్పింది. తను ఒకలాగా అంటే అది ఇంకో ఉద్దేశంలో ప్రచారం చేస్తున్నారని, ఏదేమైనా మనసులను నొప్పించి ఉంటే క్షమించాలని కోరింది. అదే సమయంలో తమ కుటుంబం గురించి లేనిపోని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడింది జీవిత. గురువారం నాడు ఏర్పాటు చేసిన తెలుగు ఫిలిం ఇండస్ట్రీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 'నా మీద వచ్చినన్ని వార్తలు వేరేవాళ్లమీద బహుశా రావేమో. మొన్నా మధ్య నా కూతురు బాయ్‌ఫ్రెండ్‌తో దుబాయ్‌కు వెళ్లిందని దుష్ప్రచారం చేశారు. ఓసారి శివాత్మిక అంటారు, కాదు శివానీ ప్రియుడితో పారిపోయిందంటారు. తీరా వార్త ఓపెన్ చేస్తే ఆ శీర్షికకు, లోపల రాసున్నదానికి సంబంధమే ఉండదు. మా ఫ్యామిలీ అంతా కలిసి దుబాయ్‌కు వెళ్లాం. దానికే ప్రియుడితో దుబాయ్‌కు లేచిపోయారని వార్తలు రాశారు. ఇలా అసత్యాలు ప్రచారం చేస్తే ఎంతో మంది జీవితాలు ప్రభావితం అవుతాయి. గరుడ వేగ సినిమా వివాదం కోర్టులో ఉంది. కోర్టులో తేలకముందే ఏదేదో చెబుతున్నారు. నిజంగా తప్పు చేశామంటే రోడ్డు మీద నిలబెట్టి కొట్టండి, ఎవరమూ కాదనం. కానీ తప్పొప్పులు తెలుసుకోకుండా అసత్యాన్ని ప్రచారం చేయకండి' అని సూచించింది.




## పైరసీని అరికట్టడంలో ఫిలిం చాంబర్ విఫలం:ఆదిశేషగిరిరావు

పైరసీని అరికట్టడంలో ఫిలిం చాంబర్ విఫలమైందని నిర్మాత ఆదిశేషగిరిరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందన్నారు. అలాగే ఫిల్మ్ పైరసీని అరికట్టడంలో ఫిలించాంబర్ విఫలమైందని, సినిమాలు విడుదలైన మరుసటి రోజే ఆన్‌లైన్‌లో, యూట్యూబ్‌లో వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓటీటీపై అందులో వస్తున్న కంటెంట్‌పై స్పందించారు. ప్రస్తుతం ఓటీటీ సమస్యగా మారిందని, సెన్సార్ లేకుండా కంటెంట్ వస్తుందన్నారు. అనంతరం ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో నెగిటివ్ న్యూస్ బాగా వేస్తున్నారని అన్నారు. చివరగా టికెట్స్ రేట్ల అంశాన్ని తీసుకోస్తూ.. టికెట్స్ రెట్స్ పెంచడం మంచిది కాదని నిర్మాత దిల్ రాజు మాట్లాడారని, అలాంటప్పుడు ప్రభుత్వంను పెంచమని అడిగేటప్పుడే ఫ్లెక్సిబుల్ రెట్స్ గురించి తెలుసుకుని అడగాల్సిందన్నారు. అలా చేస్తే సమస్యలు వచ్చేవి కావని ఆయన అభిప్రాపడ్డారు.

## నెల్సన్ దర్శకత్వంలో రజనీ సినిమా



సూపర్ స్టార్ రజనీకాంత్ ఏడు పదుల వయసు దాటినా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడంలో ఎప్పుడు ముందుంటాడు. ఏడాదికి ఒక సినిమాను విడుదల చేస్తూ అభిమానులను ఖుషి చేస్తుంటాడు. అయితే ప్రస్తుతం ఈయన హిట్టు కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నాడు. 2010లో వచ్చిన 'రోబో' తర్వాత ఇప్పటివరకు రజనీ కెరీర్‌లో ఆ స్థాయి హిట్ రాలేదు. మధ్యలో 'కబాలీ', '2.0' చిత్రాలు మంచి హైప్‌తో వచ్చినా ప్రేక్షకులను మాత్రం అంతగా ఆకట్టుకోలేకపోయాయి. అయితే 2019లో వచ్చిన 'పేట' మాత్రం రజినీకాంత్ అభిమానులను ఎంట్టంల్గ÷న్ చేసింది. గతేడాది విడుదలైన 'పెద్దన్న' ప్రేక్షకులను తీవ్రంగా నిరాశపరిచింది. శివ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రజినీ అభిమానులను కూడా ఆకట్టుకోలేకపోయింది. దాంతో తలైవా అభిమానులు ప్రస్తుతం ఆయన తరువాతి చిత్రం కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో 'డాక్టర్', 'బీస్ట్' చిత్రాల దర్శకుడు నెల్సన్ కుమార్‌తో తదుపరి సినిమాను చేయనున్నట్లు ప్రకటించాడు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధిమారన్ నిర్మిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉన్న ఈ చిత్రం ఆగస్టులో షూటింగ్ ప్రారంభించనున్నట్లు కోలీవుడ్ వర్గాల సమాచారం. 'బీస్ట్' వంటి భారీ డిజాస్టర్ తర్వాత నెల్సన్ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు..

## జీ5లో నేటినుంచి ఆర్‌ఆర్‌ఆర్ విడుదల

స్టార్ హీరోలు జూనియర్ ఎన్టీఆర్, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మల్టీస్టారర్‌గా, దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'చిత్రం ఓటీటీ స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. దాదాపు రెండు నెలల తర్వాత ఈ చిత్రం ఓటీటీలోకి వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి దక్షిణాది భాషలైన తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ వెర్షన్స్‌లో ఈ చిత్రం జీ5లో స్ట్రీమింగ్ కానుంది. అయితే రేపు ఓటీటీలో ఈ మూవీ చూసే డిజిటల్ ప్రేక్షకులకు తాజాగా జీ5 తీపి కబురు అందించింది. ఈ సినిమాకు ఇప్పుడు ఎలాంటి అదనపు చార్జీలు లేవని, సబ్‌స్క్రైబర్లు ఉచితంగా సినిమా చూడోచ్చంటూ తాజాగా ప్రకటన ఇచ్చింది. కాగా మొదట ట్రాన్సాక్షనల్ వీడియో ఆన్ డిమాండ్ (టీవీవోడీ) పద్ధతిలో ఆర్‌ఆర్‌ఆర్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు జీ5 తెలిపింది. అంటే మనం మూవీని చూడాలంటే సబ్‌స్క్రైబర్లు రూ. 100 చెల్లించి ఈ మూవీని చూడాలి. దీంతో డిజిటల్ ప్రేక్షకులంతా షాక్ అయ్యారు. థియేటర్లో డబ్బులు చెల్లించి, ఇక్కడ దబ్బుల చెల్లించాలా? అంటూ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో తమ ప్రకటనను వెనక్కి తీసుకుంటూ ఆర్‌ఆర్‌ఆర్‌ను ఉచితంగా చూడోచ్చని ఈ తాజా ప్రకటనలో తెలిపింది. డిమాండ్ ఎక్కువ ఉన్నందున్న సబ్‌సైబ్రర్లు అందరూ ఈ సినిమాను ఉచితంగా అందుబాటులోకి తెచ్చినట్లు జీ5 పేర్కొంది.





## కార్తీ సరసన శంకర్ తనయ అధితి

తమిళ స్టార్ కార్తి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. 'యుగానికి ఒక్కడు' సినిమా నుంచి గతేడాది విడుదలైన 'సుల్తాన్' వరకు ఈయన ప్రతి సినిమా తమిళంతో పాటు తెలుగులోనూ ఏకకాలంలో విడుదలయ్యాయి. తెలుగులో ఈయన సినిమాలకు టాలీవుడ్ మీడియం రేంజ్ హీరోల సినిమాలకున్నంత క్రేజ్ ఉంది. అంతేకాకుండా కార్తి ఇక్కడ ఇంటర్వూలు గాని, స్పిచ్‌లలో గాని తెలుగులోనే మాట్లాడటంతో టాలీవుడ్ ప్రేక్షకులలో మరింత అభిమానం సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఈయన చేతిలో ఐదు సినిమాలన్నాయి. అందులో 'విరుమన్' ఒకటి. ముత్తయ్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు శంకర్ కూతురు అధితి హీరోయిన్‌గా నటించింది. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని వినాయక చతుర్థి సందర్భంగా ఆగస్టు 31న విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రాన్ని 2డీ ఎంట్టంల్గ÷నమెంట్స్ పతాకంపై సూర్య, జ్యోతిక నిర్మించారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను జరపుకుంటుంది. ప్రస్తుతం కార్తి, పీ.ఎస్ మిత్రన్ దర్శకత్వంలో 'సర్దార్' సినిమా చేస్తున్నాడు. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో మంచి అంచనాలే నెలకొన్నాయి. వీటీతో పాటుగా మణిరత్నం దర్శకత్వంలో 'పొన్నియున్ సెల్వన్' చిత్రంలో నటిస్తున్నాడు. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్ర మొదటి భాగం సెప్టెంబర్ 30న విడుదల కానుంది.

## వివాహ బంధంతో ఒకటైన ఆది పినిశెట్టి, నిక్కీ గర్లానీ

కోలీవుడ్ ప్రేమజంట ఆది పినిశెట్టి, నిక్కీ గర్లానీ వివాహ బంధంతో ఒకటైయ్యారు. గురువారం చెన్నైలో వీళ్ళ పెళ్ళి ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు టాలీవుడ్ హీరోలు నాని, సందీప్ కిషన్ హజరైయ్యారు. ప్రస్తుతం వీళ్ళ పెళ్ళి ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 2015లో వచ్చిన 'మలుపు' సినిమాలో వీరిద్దరూ కలిసి మొదటి సారిగా నటించారు. అప్పుడే మంచి ఫ్రెండ్స్‌గా మారారు. ఇదే క్రమంలో ఆ ఫ్రెండ్‌షిప్ కాస్త మరకతమణి సినిమాతో ప్రేమగా మారింది. దాదాపు రెండేళ్ళు వీరిద్దరు ప్రేమ విషయాన్ని రహస్యంగా దాచారు. ఈ క్రమంలో అందరిని షాక్‌కు గురిచేస్తూ మార్చి 24న ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. ఆది పినిశెట్టి తమిళంతో పాటు, తెలుగులోనూ మంచి గర్తింపు తెచ్చుకున్నాడు. అటు హీరోగా ఇటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినీరంగంలో దూసుకుపోతున్నాడు. ఇటీవలే ఈయన ప్రధాన పాత్రలో నటించిన 'క్లాప్' నేరుగా సోని లివ్‌లో విడుదలై మంచి విజయం సాధించింది. ప్రస్తుతం ఈయన రామ్ హీరోగా నటిస్తున్న 'ది వారియర్' చిత్రంలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం జూలై 14న విడుదల కానుంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com